


**13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్**


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -306 శనివారం 7 మార్చి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# అభివృద్ధి విషయంలో రాజకీయాలొద్దు

**: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**మూసీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ**

**మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్న ముఖ్యమంత్రి**





**రంగారెడ్డిమార్చి6(జర్నలిస్ట్ వార్త):**మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. **మిగతాది 2లో...**

## లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు

**ఇరాన్ బేషరతుగా లొంగిపోతేనే ఒప్పందం ఉంటుందన్న ట్రంప్**

**యుద్ధం ముగిశాక ఇరాన్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ**

**ట్రంప్ సరికొత్త నినాదం.. 'మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్'**

**హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేసిన అమెరికా సబ్‌మెరైన్**

**యుద్ధం దెబ్బకు 90 డాలర్లకు చేరిన ముడిచమురు ధరలు**



**మార్చి6(జర్నలిస్ట్ వార్త):** ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందం జరగాలన్నా, ఆ దేశం బేషరతుగా లొంగిపోవడం మినహా మరో మార్గం లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ చేశారు. "ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలి! ఆ తర్వాత అక్కడ గొప్ప, ఆమోదయోగ్యమైన నాయకత్వం రావాలి. అప్పుడే మేము, మా మిత్రదేశాలు కలిసి ఇరాన్‌ను వినాశనం అంచుల నుంచి బయటకు తీసుకొస్తాం. ఇరాన్‌ను ఆర్థికంగా మునుపటి కంటే బలంగా తీర్చిదిద్దుతాం. ఇరాన్‌కు గొప్ప భవిష్యత్తు ఉంటుంది" అని ట్రంప్ పేర్కొన్నారు. అంతేకాకుండా తన ఎన్నికల నినాదాన్ని గుర్తుచేస్తూ.. "మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్" అంటూ కొత్త నినాదాన్ని వినిపించారు. **మిగతాది 2లో...**

## తెలంగాణ సొమ్ముతో కేరళలో ప్రచారం

**కాంగ్రెస్ మాయలో ప్రజలు పడొద్దు**

**: మాజీమంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్,మార్చి6(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిందని కల్లబొల్లి మాటలు చెప్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్క రాష్ట్రమైన కేరళలో మాత్రం రూ.వందల కోట్ల తెలంగాణ ప్రజాధనాన్ని మంచి నీళ్లలా పారబోస్తున్నారని బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉప నేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ సొమ్ముతో కేరళలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ఆర్భాటాన్ని చేస్తున్నదని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేరళ ఎన్నికల కోసం అక్కడి మలయాళ పత్రికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫొటోలతో ఇస్తున్న ఫుల్ పేజీ యాడ్స్ చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఖజానా **మిగతాది 2లో...**

## అసోంలో కూలిన సుఖోయ్ యుద్ధవిమానం



**ఇద్దరు పైలట్లు దుర్మరణం**

**ఒకరు ఆపరేషన్ సిందూర్ పైలట్ పూర్వేశ్ దురాగ్కర్**

**న్యూఢిల్లీ,మార్చి6(జర్నలిస్ట్ వార్త):** అస్సాంలోని కర్బీ ఆంగ్లాంగ్‌లో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ జెట్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు చనిపోగా.. వారిలో ఒకరైన ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ దురాగ్కర్ ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లుగా సమాచారం. ఈ విషయాన్ని పూర్వేష్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు**మిగతాది 2లో...**

## అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి


**సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ**



**హైదరాబాద్,మార్చి6(జర్నలిస్ట్ వార్త):** అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు.
**మిగతాది 2లో...**

## వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా

**మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్,మార్చి6(జర్నలిస్ట్ వార్త):** చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. **మిగతాది 2లో...**

## యూపీఎస్సీ సివిల్స్ 2025 తుది ఫలితాల విడుదల

**వివిధ కేంద్ర సర్వీసులకు 958 మంది ఎంపిక**

**ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచిన అనుజ్ అగ్నిహోత్రి**

**సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు**

**23వ ర్యాంకు సాధించిన జశ్వంత్ చంద్ర**



**న్యూఢిల్లీ,మార్చి6(జర్నలిస్ట్ వార్త):** దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ పరీక్ష-2025 తుది ఫలితాలు ఇవాళ విడుదలయ్యాయి. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్‌ఎస్ సహా వివిధ కేంద్ర సర్వీసుల కోసం మొత్తం 958 మంది అభ్యర్థులను యూపీఎస్సీ ఎంపిక చేసింది. ఈ ఫలితాల్లో అనుజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి టాపర్‌గా నిలవగా, రాజేశ్వరి సువే రెండో ర్యాంకు, అకన్ష్ ధుల్ మూడో ర్యాంకును కైవసం చేసుకున్నారు. **మిగతాది 2లో...**



## నాచారం బ్రహ్మోత్సవాలకు కెసిఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,**మార్చి6(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను నాచారం గుట్ట శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ప్రతినిధులు కలిశారు. ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ఆహ్వాన పత్రికను , స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భగా ఆలయ అర్చకులు కేసీఆర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ , ఈవో రంగాచారి , అర్చకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ



**ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్**

**ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం**

**గతంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేసిన ఎర్రబెల్లి స్వర్ణ**

# అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ̧÷÷-ల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ ̧÷÷-ల ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖరరావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని అన్నారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్, ఇతర సంబంధిత అధికారుల దృష్టికి తాను కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి అనేకసార్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ, ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదని చెప్పుకొచ్చారు. భూసేకరణకు సంబంధించిన భూమికి రూ. 2.54 కోట్ల పరిహారం లబ్దిదారులకు ప్రభుత్వం చెల్లించినప్పటికీ మధ్య దళారులు అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపించి, సర్వీసు రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత జీహెచ్‌ఎంసీ, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకొని సర్వీస్ రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించటానికి సహకరించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు.

# వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు. ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్‌ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# అసోంలో కూలిన సుఖోయ్ యుద్ధవిమానం

(మొదటి పేజీ తరువాయి)


. పూర్వేష్(28).. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ముందుగా ఈ విషయం తమకు తెలియదని.. ఆపరేషన్ సిందూర్ ముగిసిన 15 రోజుల తరువాత తెలిసిందని పూర్వేష్ తండ్రి రవీంద్ర దురాగ్కర్ తెలిపారు. యుద్ధ సమయంలో పూర్వేష్ వద్ద ఫోన్ లేదని.. యుద్ధం ముగిసిన తరువాత పూర్వేష్ తమకు కాల్ చేసి విషయం చెప్పాడని రవీంద్ర తెలిపారు. అస్సాంలో ప్రమాదం జరగడానికి ఒక రోజు ముందు తన కొడుకుతో మాట్లాడినట్లు రవీంద్ర తెలిపారు. ఇంతలోనే ఇలా జరిగిందంటూ కన్నీరమున్నీరయ్యారు. తన కొడుకు భారత వైమానిక దళంలో భాగమైనందుకు చాలా గర్వంగా ఉందన్నారు. పూర్వేష్ ఎప్పుడు మాట్లాడినా యుద్ధ విమానాలను నడిపిన తన అనుభవాన్ని, ఐఏఎఫ్ జెట్‌ల వేగం గురించి ఎంతో ఆసక్తిగా చెబుతుండేవాడని.. తన సహోద్యోగులను ఎంతో గౌరవించేవాడని రవీంద్ర తెలిపారు. 'నా కొడుకు దేశ సేవలో తనను తాను త్యాగం చేసుకున్నాడు. పూర్వేష్ తన కలను నెరవేర్చుకున్నాడు. కానీ, తను కోరుకున్నంతగా దేశానికి సేవ చేయలేకపోయాడు. కేవలం 4 సంవత్సరాలు మాత్రమే పని చేశాడు. పది రోజుల క్రితం మా ఇంటికి వచ్చాడు. తిరిగి విధుల్లోకి చేరిన తరువాత ఇలా జరిగింది.' అంటూ రవీంద్ర విలపించారు. ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్, స్క్వాడ్రన్ లీడర్ అనుజ్ శిక్షణా మిషన్‌లో ఉన్నారు. జోర్హాట్ వైమానిక స్థావరం నుండి వీరి జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కనిపించకుండా పోయింది. సాయంత్రం 7:42 గంటలకు సుఖోయ్‌తో కమ్యూనికేషన్ కోల్పోయినట్లు తెలిపిన అధికారులు.. జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి 60 కిలోమీటర్ల దూరంలో కూలిపోయినట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కర్ ఈ తోయిబాలో భాగమైన రెసిస్టెన్స్ ఫ్రంట్ ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారతదేశం మే 7వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే భారత భద్రతా దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తరువాత పాకిస్థాన్.. భారత్‌పై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులకు తెగబడగా.. భారత రక్షణ దళాలు సమర్థంగా అడ్డుకున్నాయి. ప్రతిదాడులతో పాక్‌ను షేక్ చేశాయి. మే 10వ తేదీన ఇరు దేశాలు కాల్పుల విరమణ ప్రకటించారు. దాంతో ఆపరేషన్ సిందూర్ నిలిచిపోయింది.

# 9నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు

## ఈ సమావేశాల్లోనే స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం

## ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు

**న్యూఢిల్లీమార్చి6(జర్నలిస్ట్ వార్త):**



కేంద్ర బ్జడెట్‌పై రెండో దశ సమావేశాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి దశ సమావేశాలు అర్ధాంతరంగా వాయిదాపడ్డాయి. సభలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో సమావేశాల్ని వాయిదా వేశారు. రెండో దశ బ్జడెట్ సమావేశాల్లోనే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడతారు. తర్వాత దీనిపై చర్చ, ఓటింగ్ ఉంటాయి. ఈ పక్రియ ప్రారంభమయ్యే వరకు స్పీకర్ చైర్‌లో ఓం బిర్లానే ఉంటారు. సోమవారం ప్రారంభం కానున్న చర్చ సమయంలో మాత్రం ఆయన సాధారణ ఎంపీలాగే సభలో కూర్చుంటారు. పార్లమెంట్ నిబంధనల ప్రకారం ఒక ఎంపీగా.. తన స్పీకర్ పదవిని రక్షిస్తూ మాట్లాడే అవకాశం కూడా ఉంటుంది. తాజా సమావేశాలు ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. వచ్చే వారం లోక్‌సభలో స్పీకర్‌పై కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టబోతుంది. ఈ నేపథ్యంలో ఈ తీర్మానంపై ఉత్కంఠ నెలకొంది. అందుకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ప్రతి ఒక్కరూ సభలో చర్చ, ఓటింగ్ సందర్భంగా అందుబాటులో ఉండాలని ఆదేశించాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ గత నెలలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇచ్చాయి. దీనిపై ఈనెల 9, 10 తేదీల్లో చర్చ, అనంతరం ఓటింగ్ జరగనుంది. అందువల్ల ఈ రెండు రోజుల్లో తమ ఎంపీలు అందరూ సభకు హాజరవ్వాలని, అందుబాటులో ఉండాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ఈ మేరకు తమ ఎంపీలు సభలో ఉండి, ప్రభుత్వానికి మద్దతు తెలపాలని బీజేపీ సూచించింది. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని కోరుతూ గత నెలలో ప్రతిపక్షాలకు చెందిన 118 మంది ఎంపీలు సంతకాలు చేసి, నోటీసులు ఇచ్చారు. అయితే, నోటీసు ఇచ్చిన తర్వాత నుంచి సభ వాయిదా పడి కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ



**హైదరాబాద్,మార్చి6(జర్నలిస్ట్ వార్త):**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణను నియమించారు. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రబెల్లి స్వర్ణకు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేశారు. 2002లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణ, నగరానికి మొట్టమొదటి మహిళా మేయర్‌గా సేవలు అందించారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కూడా గతంలో బాధ్యతలు నిర్వర్తించారు. ఎర్రబెల్లి స్వర్ణను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమించడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యూపీఎస్సీ సివిల్స్ 2025 తుది ఫలితాల విడుదల

(మొదటి పేజీ తరువాయి)



ఈసారి ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు చెందిన అభ్యర్థులు తమ సత్తా చాటారు. దాదాపు 30 మందికి పైగా తెలుగు అభ్యర్థులు సివిల్స్‌లో విజయకేతనం ఎగురవేయడం విశేషం. ముఖ్యంగా ఆల్ ఇండియా 23వ ర్యాంకుతో జీను శ్రీ జస్వంత్ చంద్ర, 55వ ర్యాంకుతో గుడెల్లి సృజన (పెద్దపల్లి జిల్లా) ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టాప్ ర్యాంకర్లుగా నిలిచారు. వీరిద్దరూ ప్రస్తుతం తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతుండటం గమనార్హం.

ఇక ఇతర తెలుగు అభ్యర్థుల్లో పోలవరపు ధ్వనీష్ (108), అట్ల తరుణ్ తేజ (123), శ్రీగిరిరాజు వి.పి.ఎస్. సాయి కృష్ణ (125), కొలిపాక శ్రీకృష్ణ సాయి (150), బానోత్ లక్ష్మి రచన (178), ఎస్. వర్షిత్ రెడ్డి (259), మాసమ్మగారి పవన్ కుమార్ రెడ్డి (297) మంచి ర్యాంకులు సాధించారు. అలాగే వెలిమినేటి విక్రమ్ సింహా రెడ్డి (541), గుమ్మల శ్వేత (573), వెలిమినేటి విజయసింహా రెడ్డి (682), పుడారి రాహుల్ (748), కత్తిమాని అనిరుధ్ (786), కొరపోతుల శ్రీకర్ రాజు (806), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823), కట్టా ప్రత్యూష (908), రాజశేఖర్ గోగుల (920), గుగోలత్ జితేందర్ నాయక్ (939) కూడా విజేతల జాబితాలో నిలిచారు. లక్షలాది మంది పోటీపడే ఈ పరీక్షలో తెలుగు యువత ఈ స్థాయి విజయాలు సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. పూర్తి ఫలితాల జాబితాను బజూంఎ.న్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

# అభివృద్ధి విషయంలో రాజకీయాలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

నేను సీఎం అయిన తర్వాత రేషన్ కార్డు ఇచ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని



అన్నారు.మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్వాలగూడలో ఎకో హిల్ పార్క్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బుద్వేల్ లేఅవుట్‌తో కలిపే రేడియల్ రోడ్-2 ఇంటర్‌చేంజ్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి

శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్లు రవి,ఎంఎల్ ఏలు ప్రకాష్ గౌడ్, మల్‌రెడ్డి రంగా రెడ్డి ,సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులుహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎకో హిల్ పార్క్ ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.

# తెలంగాణ సొమ్ముతో కేరళలో ప్రచారం


(మొదటి పేజీ తరువాయి)

ఒక ఏటీఎంలా మారిందని అర్థమవుతోందని తెలిపారు.

ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ నమ్మించి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇక్కడ ప్రజల గొంతు కోసి, కేరళలో కలర్ పేజీల్లో యాడ్స్ ఇస్తోందని విమర్శించారు. ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే తెలివి లేదు గానీ, ప్రకటనల పేరిట తెలంగాణ ప్రజల ధనం కేరళలో వృధా చేస్తారా?అని ప్రశ్నించారు. ఆడబిడ్డల కంట్లో మట్టికొట్టి కేరళ పత్రికల్లో మాత్రం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేశామంటూ దొంగ ప్రచారం చేసుకుంటున్నదని విమర్శించారు. నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయకపోగా విద్యార్థులపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడుతున్నారని తెలిపారు. బడుల్లో చదువుకునే పిల్లలకు కనీస వసతులు లేవని పేర్కొన్నారు. ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి కొర్రీలు పెట్టి సగానికి పైగా రైతులను నట్టేట ముంచారని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేల రైతుభరోసాను రెండు సీజన్లకు ఎగ్గొట్టిందని తెలిపారు.కనీసం యూరియా సరఫరా చేసే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ఆసరా పెన్షన్ రూ.నాలుగు వేలకు పెంపును గాలికొదిలేశారని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను చెల్లించడం చాతగాని కాంగ్రెస్ ప్రభుత్వం కేరళలో మాత్రం అద్భుత పాలన అంటూ ప్రచారం చేసుకుంటున్నదని విమర్శించారు. అధిష్టానాన్ని మెప్పించడానికి తెలంగాణ ఖజానాను కాంగ్రెస్ అక్షయ పాత్రగా మార్చారని తెలిపారు. తెలంగాణ ప్రజల కన్నీళ్లు తుడవలేని సీఎం రేవంత్‌రెడ్డి కేరళలో ప్రచారం కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేయడం శోచనీయమని పేర్కొన్నారు. అబద్ధపు హామీలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాయలో కేరళ ప్రజలు పడొద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇతర రాష్ట్రాల్లో దొంగ ప్రచారాలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

# లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు


(మొదటి పేజీ తరువాయి)



మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. క్షిపణి దాడులు, నావికాదళ దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్ లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై దాడులు విస్తృతం చేయగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడుతోంది.

కొన్ని రోజుల కిందట హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా సబ్‌మెరైన్ దాడి చేసి ముంచేయడం ఉద్రిక్తతలను పతాక స్థాయికి చేర్చింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఇరాన్‌లో వెయ్యి మందికి పైగా మరణించగా, ఇజ్రాయెల్, లెబనాన్‌లలో డజన్ల కొద్దీ ప్రాణాలు కోల్పోయారు. టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురుస్తుండటంతో వేలాది మంది రాజధానిని వదిలి పారిపోతున్నట్లు ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది.ఇదిలా ఉండగా, ట్రంప్ యుద్ధ అధికారాలను నియంత్రించేందుకు చేసిన ప్రయత్నాలను వాషింగ్టన్‌లో సెనేట్ రిపబ్లికన్లు అడ్డుకున్నారు. ప్రస్తుతానికి అమెరికా బలగాలు నేరుగా రంగంలోకి దిగకపోయినా, భవిష్యత్తులో ఆ అవకాశాన్ని వైట్‌హౌస్ కొట్టిపారేయలేదు. ఈ యుద్ధం ప్రభావం ప్రపంచ వాణిజ్యం, ఇంధన సరఫరాలపై తీవ్రంగా పడుతోంది. హార్ముజ్ జలసంధిలో దాడుల భయంతో నౌకల రాకపోకలు తగ్గిపోవడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్లకు చేరాయి. భద్రతా కారణాల దృష్ట్యా పలు షిప్పింగ్ సంస్థలు తమ సర్వీసులను నిలిపివేస్తున్నాయి.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన మూల మధుకర్ రెడ్డి.




**బయ్యారం/మార్చి6(జర్నలిస్ట్ వార్త):**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా హైదరాబాద్ లో వారి నివాసంలో గురువారం మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్,చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యారం సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు వారు తెలిపారు.

## ప్రైవేట్ టీచర్ల నుంచి ప్రొఫెషనల్ టాక్స్ వసూలు అన్యాయం - రామారావు



**ఖమ్మం/మార్చి6(జర్నలిస్ట్ వార్త):**
ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల నుంచి ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేయడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టిపిటిఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తక్కువ జీతాలతో జీవనం సాగిస్తున్న ప్రైవేట్ టీచర్లపై పన్ను భారం మోపడం అన్యాయమని పేర్కొన్నారు. ముందుగా ప్రైవేట్ పాఠశాలల్లో జీవో నెంబర్1 నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ వంటి నిబంధనలపై తనిఖీలు చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖను కోరారు.ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేసే ఫీజుల్లో 50 శాతం ఉపాధ్యాయుల జీతాలకు కేటాయించేలా చర్యలు తీసుకున్న తర్వాతే ప్రొఫెషనల్ టాక్స్ అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చౌహాన్, సురేష్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో మార్చి 6 (జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఏలుకుర్తి ఆమ్లెట్ రామన్నగూడెంలో ఇటీవల మరణించిన కొలిపాక సాంబ లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయంగా గ్రామ ఉప సర్పంచ్ కొలిపాక రమేష్ 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం అందజేశారు. సుమారు తొమ్మిది రోజుల క్రితం కొలిపాక సాంబ లక్ష్మి మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శిస్తూ ఈ సహాయం అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో గ్రామ ప్రజలు ఒకరికి ఒకరు అండగా నిలవడం గొప్ప విషయమని గ్రామ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏలుకుర్తి గ్రామ సర్పంచ్ నరిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మినుముల సురేష్, పార్టీ ముఖ్య కార్యకర్తలు గాజుల సదానందం, కొలిపాక బిక్షపతి, పెండ్యాల రాజు, కొలిపాక బలరాం, ఊదరి కొమురయ్య, కొలిపాక సాంబరాజు, పిట్టల అనిల్, ముప్పిడి రాజేష్, కొలిపాక శ్రీను, కొలిపాక రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ మౌనిక



**తల్లాడ/మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని వెంగన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ బోడ మౌనిక గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి సహకారం అందించిన ఎమ్మెల్యేలు, మంత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం మరిన్ని పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడ శ్రీను నాయక్, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బుద్ధి సాగరం, నాగేశ్వరరావు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా అజ్మీర కల్పన నాయక్ జన్మదిన వేడుకలు.



**బయ్యారం/మార్చి6(జర్నలిస్ట్ వార్త);**
బయ్యారం మేజర్ గ్రామ పంచాయితీ లో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకురాలు ఆజ్మీర కల్పన సునిల్ నాయక్ జన్మదిన వేడుకలు కాకతీయ నగర్ లోని వారి స్వగృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాధన ఉద్యమ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరభద్రం అడిదెల,మండల నాయకులు సంపత్ యాదవ్ నీలారపు,రచ్చ చంద్రమౌళి,ఉదయ్ కీర్తి,సతీష్ యాదవ్ కసనబోయిన,సందీప్ యాదవ్ చందు,లెనిన్ యాదవ్ కంబాల,శ్రీకాంత్ యాదవ్ దావ,వినయ్ యాదవ్ నల్లబోతు,వేణు గౌడ్ పంజాల,సాగర్ నాయుడు మేడి తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంటకు నీరు ఇవ్వాలని

# గిరిజన రైతుల ఆందోళన.




### -ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం.

**బయ్యారం/మార్చి6(జర్నలిస్ట్ వార్త);**
బయ్యారం మండలంలో 2025 ఖరీఫ్ పంట ముగియడంతో బయ్యారం పెద్ద చెరువులో నీరు సమృద్ధిగా నిల్వ ఉండడంతో రబీ పంట సాగుకు సుమారు 1500 ఎకరాలకు నీరు అందించే విధంగా ఇరిగేషన్,రెవిన్యూ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని చౌటు గడ్డ ఈసం లక్ష్మయ్య బుర్ర వరకు సాగు నీరు చేసే విధంగా ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు చేసి నీటి విడుదల చేపట్టారు.ఇర్సులాపురం రైతులకు గత కొన్ని రోజులుగా నీరు రావడంలేదని,ఇరిగేషన్ అధికారులు సక్రమంగా నీరు విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని,దీని వలన వరి పంట ఎండిపోతుందని ఆరోపిస్తూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం బయ్యారం పెద్ద చెరువు కట్ట మీద గిరిజన రైతులు పంటలకు చెరువు నీరు సక్రమంగా అందించాలని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.వెయ్యి ఎకరాల సాగు కాలువకు తక్కువ నీరు ఇస్తూ,500 ఎకరాల సాగు కాలువకు ఎక్కువ నీరు ఇరిగేషన్ అధికారులు విడుదలతో మా పంటలు ఎండిపోతున్నాయని ఇర్సులాపురం రైతులు ఆరోపిస్తున్నారు.విడతలవారీగా నీటిని విడుదల చేసి మా పంటలను కాపాడాలని వేడుకున్నారు.
ఈ కార్యక్రమంలో రైతులు కత్తి అశోక్, పిండిపోలు రాములు,కొట్టెం గణేష్, జార వినోద్,స్వర్ణపాక ప్రసాద్,కుంజా రమేష్,వట్టం శ్రీకాంత్,జార వెంకన్న, బానోత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.30 లక్షల సీసీ రోడ్లకు శ్రీకారం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య సహకారమే అభివృద్ధికి బలం: సర్పంచ్ యాదగిరి



**వేలేరు/హనుమకొండ బ్యూరో, మార్చి 6 (జర్నలిస్ట్ వార్త):**మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సహకారంతో వేలేరు మండల కేంద్రంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బిల్లా యాదగిరి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య సహకారంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకొచ్చి పనులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే ప్రధాన రహదారి వెంట డ్రైనేజీ నిర్మాణ పనులను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఇప్పటికే గ్రామానికి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి రూ.22 లక్షలు, వీఓ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు సాధించేందుకు కృషి కొనసాగుతుందని



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వార్డు సభ్యులు సురేష్, సంధ్య, ప్రశాంత్, ప్రవళిక, చైతన్య, సునీల్‌తో పాటు కాలనీ పెద్దలు వేణుగోపాల్ రెడ్డి, వీరారెడ్డి, రాజు, రవీందర్ రెడ్డి, సాంబరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ మహిళలు దేశానికి బలం

### విశ్వశాంతి విద్యాలయంలో మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

**సత్తుపల్లి/మార్చి6(జర్నలిస్ట్ వార్త):**
ప్రాచీన కాలం నుంచి భారతీయ మహిళలు ప్రేమ, సహనం, త్యాగం, శక్తికి ప్రతీకలుగా నిలుస్తూ సమాజ అభివృద్ధికి, దేశ పురోగతికి కీలక పాత్ర పోషిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) సందర్భంగా మహిళలను గౌరవించి ప్రోత్సహించేందుకు శుక్రవారం సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో మహిళా ఉపాధ్యాయులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీల మొదటి రోజు బాటిల్ గేమ్స్, బెలూన్ గేమ్స్ వంటి వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించగా మహిళా ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని తమ



ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయుల మధ్య స్నేహభావం పెంపొందించేలా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు



యాజమాన్యం తెలిపారు.పోటీల్లో విజయం సాధించిన వారికి శనివారం బహుమతులు అందజేసి సత్కరించనున్నట్లు విద్యాలయ యాజమాన్యం వెల్లడించింది. కార్యక్రమంలో విద్యాలయ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలనప్రగతి ప్రణాళికతో సత్ఫలితాలు సాధించాలి

### రెవెన్యూ అటవీ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం -ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం/మార్చి 6 (జర్నలిస్ట్ వార్త):**
ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

**డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి**

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గతంలో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థల్లో చోటుచేసుకున్న లోపాలపై మంత్రి సమీక్షించారు. కొన్ని ప్రాంతాల్లో సరైన స్థాయిలు లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోతూ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందన్నారు. ఇంజినీరింగ్ అధికారులు ఎక్కడ నీరు నిలిచిపోతుందో గుర్తించి వెంటనే సరిచేయాలని ఆదేశించారు. అవసరమైతే లోపభూయిష్ట నిర్మాణాలను తొలగించి కొత్తగా నిర్మించాలన్నారు. గతంలో జరిగిన తప్పిదాలకు బాధ్యులైన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు




**.అటవీరెవెన్యూ భూముల వివాదాలకు ముగింపు**

ఉమ్మడి జిల్లాలో ఏళ్లుగా కొనసాగుతున్న అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దు వివాదాలను ఈ 99 రోజుల కార్యాచరణలో పరిష్కరించాలని మంత్రి పేర్కొన్నారు. కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లెందు, వైరా నియోజకవర్గాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. కలెక్టర్లు, అటవీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది కలిసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి సరిహద్దులను ఖరారు చేయాలని ఆదేశించారు.

**ప్రజాప్రతినిధులకు శిక్షణ**

కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, మేయర్లు, చైర్మన్లకు పాలనాపరమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న ఉమ్మడి జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.



గ్రామ పంచాయతీలకు విడుదలవుతున్న నిధులను పారదర్శకంగా వినియోగించాలని సూచించారు.

**రైతులకు అవగాహన కార్యక్రమాలు**

వ్యవసాయంలో అధికంగా ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు భూసార పరీక్షలు, పంట మార్పిడి విధానంపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఆదర్శ సాగు పద్ధతులు తెలుసుకునేందుకు రైతులకు క్షేత్ర పర్యటనలు ఏర్పాటు చేయాలని సూచించారు.
ఎన్నికల తరువాత ప్రజాప్రతినిధులందరూ పార్టీలకు అతీతంగా ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మేయర్లు, చైర్మన్లు పాల్గొన్నారు..

# విజయవంతంగా ప్రజాపాలన ప్రగతి నివేదిక సన్నాహక సమావేశం

**తల్లాడ/మార్చి6(జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఏ. శ్రీధర్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు మార్చి 6 నుంచి జూన్ 15 వరకు 99 రోజుల పాటు ప్రజాపాలనప్రగతి నివేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. అదేవిధంగా మార్చి 6 నుంచి మార్చి 15 వరకు ప్రత్యేక పరిష్కార



కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని



వినియోగించుకుని తమ సమస్యలు, అవసరాలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో సురేష్ బాబు, ఎంఈఓ దామోదర ప్రసాద్, సింధు, కార్తీక్, ఏపీఓ కోటయ్య, ఈజీఎస్ అధికారులు, ఈసీ అరుంధతి, సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

## అక్షరమే ఆయుధం, చదువే మన ఆస్తి

**జాఫర్‌గఢ్/మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు భరోసానిస్తూ ఏ7 ఫౌండేషన్ , స్వేరో స్టూడెంట్స్ యూనియన్ సంయుక్తంగా పరీక్ష కిట్లను పంపిణీ చేశాయి. శుక్రవారం జాఫర్‌గఢ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఏ7 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బరిగెల అరవింద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ సభ్యులు ఆరూరి పృథ్వీ, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్ స్వేరో హాజరై మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యతోనే




ప్రతిదీ సాధ్యం. మన జీవితాల్లో మార్పు తీసుకువచ్చే గొప్ప ఆస్తి చదువు మాత్రమే అని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు ఏ7 ఫౌండేషన్ సభ్యులు ఆరూరి పృథ్వీ,గోకల కన్నయ్య,మాగి వంశీ, మారపెల్లి అభిషేక్,యాకర అరవింద్, విద్యార్థుల భవిష్యత్తు కోసం సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన ఏ7 ఫౌండేషన్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ సభ్యులను పాఠశాల సిబ్బంది, స్థానికులు అభినందించారు.

# మండలాన్ని పారిశుద్ధ్యరహిత మండలంగా తీర్చిదిద్దాలి

**-ఎంపీడీవో జి. కిషన్**



**రాయపర్తి/మార్చ్ 6(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని అన్ని గ్రామాలను పారిశుద్ధ్యరహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్ అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల కార్య చరణ ప్రణాళిక ప్రజా పాలన బిప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి మార్చి 15 వరకు గ్రామాలలో 10 రోజులు మండలంలోని గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, రోడ్ల శుభ్రత, డ్రైనేజీల పూడికతీత, పెండింగ్ సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ,ప్రకాష్, ఏఈ లు అనూష,రవళి, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 30 వేల ఆర్థిక సహాయం



**రాయపర్తి/మార్చ్ 6(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు సంధ్యారాణికి అనారోగ్యంతో మరణించగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని ముదిరాజ్ మహాసభ నాయకులు పరామర్శించి ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గశీ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెసర రాజు సహకారంతో 30 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేశారు. అనంతరం అన్నెపు అంజయ్య కుటుంబ సభ్యులు పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభల మండల కార్యవర్గం చేవ్వ కాశినాదం, తదితరులు పాల్గొన్నారు

# జ్ఞాననేత్రం – వివేక సూత్రం.

జ్ఞానికీ, అజ్ఞానికీ మధ్య ఉన్న తేడా బాహ్య రూపంలో ఉండదు... అది కేవలం వారి అంతరంగ ప్రవృత్తిలోనే దాగి ఉంటుంది.
ప్రపంచమనే మహాసముద్రంలో మానవులందరూ ప్రయాణీకులే. అయితే, కొందరు అలల తాకిడికి కొట్టుకుపోతుంటే, మరికొందరు ఆ అలలనే సోపానాలుగా చేసుకుని గమ్యాన్ని చేరుకుంటారు. ఇక్కడే ఉద్భవిస్తుంది అసలైన ప్రశ్నఎవరు జ్ఞాని? ఎవరు అజ్ఞాని?

## స్వార్థం వర్సెస్ సర్వార్థం

అజ్ఞాని ఎప్పుడూ నేను నాది అనే సంకుచిత వలయంలో బంధీ అయి ఉంటాడు. తన సుఖం, తన లాభం తప్ప లోకం ఏమైపోయినా అతనికి అనవసరం. కానీ, జ్ఞాని దృష్టి విశాలమైనది. తన ఎదుగుదల సమాజ హితంతో ముడిపడి ఉందని అతడు గుర్తిస్తాడు. అజ్ఞాని తన తప్పులను ఇతరులపై నెట్టేయడానికి ప్రయత్నిస్తే, జ్ఞాని తనను తాను నిరంతరం సంస్కరించుకుంటూ ఉంటాడు.
నిజమైన జ్ఞానం అంటే పుస్తకాలు చదవడం మాత్రమే కాదు, చదివిన దానిని ఆచరణలో పెట్టడం. అజ్ఞాని



తనకు అన్నీ తెలుసని గర్విస్తాడు (అల్పవిద్యా మహాగర్వి). జ్ఞాని తాను తెలుసుకోవాల్సింది ఇంకా ఎంతో ఉందని వినయంగా ఉంటాడు.
ఒక చిన్న ఉదాహరణతో చెప్పాలంటే. పండిన చెట్టు కొమ్మ ఎప్పుడూ వంగి ఉంటుంది. అలాగే జ్ఞానం పెరిగే కొద్దీ మనిషిలో వినయం పెరుగుతుంది. ఫలాల్ని ఇవ్వని ఎండిన కర్రలా అజ్ఞాని గర్వంతో విర్రవీగుతూ చివరకు విరిగిపోతాడు.

## సుఖదుఃఖాల పట్ల స్పందన

జీవితంలో కష్టాలు రావడం సహజం. దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః
అన్నట్లుగా. కష్టం వస్తే కుంగిపోకుండా, సుఖం వస్తే పొంగిపోకుండా స్థితప్రజ్ఞతతో ఉండటం జ్ఞాని లక్షణం. అజ్ఞాని మాత్రం ప్రతి చిన్న సమస్యకూ ఆందోళన చెందుతూ, ఇతరులను నిందిస్తూ తన శాంతిని తానే దూరం చేసుకుంటాడు.

లోకంలో చీకటిని పోగొట్టడానికి సూర్యుడు ఎలాగో, మనసులోని అజ్ఞానమనే చీకటిని తొలగించడానికి వివేకం అలా అవసరం. మనిషి పుట్టుకతో ఎవరూ జ్ఞాని కాదు. అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ, అహంకారాన్ని వదిలి, ఆత్మశోధన చేసుకున్నప్పుడే అజ్ఞాని కూడా జ్ఞానిగా పరివర్తన చెందుతాడు. బాహ్య ప్రపంచాన్ని గెలవడం కంటే, అంతరంగాన్ని గెలవడమే అసలైన జ్ఞానం.



**సీనియర్ జర్నలిస్ట్ బిర్రు కరుణాకర్**
**సెల్ నంబర్ 9701249103**

# ఆదివాసీలపై అటవీశాఖ అధికారుల దాడులు తక్షణమే ఆపాలి: తంబళ్ల రవి

## ఆదివాసుల భూములు వారికే చెందాలి



**కొత్తగూడెం/మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ గిరిజన మోర్చా బాధ్యులు తంబళ్ల రవి ఉరుములబండ గ్రామంలో పర్యటించి ఆదివాసి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు గత నలభై సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నప్పటికీ అటవీశాఖ అధికారులు వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వాల కాలంలోనే ఈ భూములకు పట్టాలు పొందినప్పటికీ అదే భూముల్లో అటవీశాఖ అధికారులు కంచెలు వేసి ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆదివాసులకు చెందిన భూములను తక్షణమే వారికి అప్పగించాలని, అటవీశాఖ అధికారులు దాడులకు పాల్పడటం సరైంది కాదని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన దాడుల్లో ఓ యువకుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ప్రాణాలు తీసే విధంగా అధికారులు వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని అన్నారు. ఈ ఘటనపై ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆదివాసీలపై దాడులు వెంటనే ఆపాలని, లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గూడా ముత్యాలరావు, శ్రీనివాసరావు, కారం రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్‌కు టీజేఎంయూ వినతి



**ఖమ్మం/మార్చి6(జర్నలిస్ట్ వార్త):**జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (ఎన్‌యూజేఐ అనుబంధ సంస్థ) ప్రతినిధులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టికి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎం.డి. ఫసుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్‌ను కలిసి వివిధ సమస్యలను వివరించారు. జిల్లాలో జరుగుతున్న అక్రిడేషన్ ప్రక్రియలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆర్ఎన్ఐ సర్టిఫికెట్ ఆధారంగా ఎంపినల్‌తో సంబంధం లేకుండా చిన్న పత్రికల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్ కార్డులు అందించడంతో పాటు 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల మాదిరిగా నెలకు రూ.10 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా జర్నలిస్టు భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించి, అవసరమైన వసతులతో కూడిన భవనం మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజుల్లో 50 శాతం రాయితీ అమలు చేయాలని కూడా వినతి పత్రంలో పేర్కొన్నారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.డి. ఫసుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవెల్ల రవి కుమార్, ఉపాధ్యక్షులు కేసీరాజు వెంకటరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారత్నం, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# విబి రామ్ జీ పనులను పర్యవేక్షించిన ఎంపీడిఓ దీపిక.





**బయ్యారం/మార్చి6(జర్నలిస్ట్ వార్త);**బయ్యారం మండలంలోని నారాయణపురం గ్రామపంచాయతీలో విబి రామ్ జీ పనులను మండల ఎంపీడీవో దీపిక పరిశీలించారు. మొక్కల నర్సరీ,ప్లాంటేషన్ పనులను పరిశీలించి విబి రామ్ జీ ఏపిఓ నరేష్ కు పలు సూచనలు చేశారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామస్తులకు పనుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ



**ఐనవోలు/మార్చ6(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో గల సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏ7 ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బరిగెల అరవింద్ నేతృత్వం వహించగా, ముఖ్య అతిథిగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యే అసలైన ఆస్తి అని, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ఫౌండేషన్ సభ్యులు ఆరూరి పృథ్వీ, గోకల కన్నయ్య, మాగి వంశీ, మారపెల్లి అభిషేక్, యాకర అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

## - ఏ7 ఫౌండేషన్ ఉదారత




**చిల్పూర్/మార్చి6(జర్నలిస్ట్ వార్త);**
విద్యతోనే ఏదైనా సాధించవచ్చని, విద్యార్థులు చదువునే ఆస్తిగా భావించాలని ఏ7 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బరిగెల అరవింద్ అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండల కేంద్రంలోని పల్లగుట్ట జడ్పీహెచ్ఎస్పాఠశాలలో ఏ7 ఫౌండేషన్ , స్వేరో స్టూడెంట్స్ యూనియన్ సంయుక్తంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జి ధార సందీప్, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు ధార రమేష్, తరుణ్ , ఫౌండేషన్ సభ్యులు పృథ్వీ, కన్నయ్య, వంశీ, అభిషేక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగాఏ7 ఫౌండేషన్ : పరీక్ష కిట్ల పంపిణీ

**జాఫర్గఢ్/మార్చి6(జర్నలిస్ట్ వార్త);**




పదవ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలనే ఉద్దేశంతో ఏ7 ఫౌండేషన్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ సంయుక్తంగా విద్యార్థులకు బాసటగా నిలిచాయి. శుక్రవారం జనగామ జిల్లా జాఫర్గఢ్ మండలం తిడుగు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ గోపు సోమయ్య, ఉప సర్పంచ్ కలకోటి మనోహర్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్. మాట్లాడుతూ సంపాదించుకునే గొప్ప ఆస్తి చదువు మాత్రమే అని అతిథులు విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఏ7 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బరిగెల అరవింద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాదారపు కిషన్, కలకోటి ప్రసన్న, వార్డు సభ్యులు యాకయ్య, ఫౌండేషన్ సభ్యులు పృథ్వీ, కన్నయ్య, వంశీ, అభిషేక్, అరవింద్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.


# ఇంటింటికీ త్రాగు నీరు అందించడమే లక్ష్యం

## - గారే సహేంద్రభిక్షపతి.




**రాయపర్తి/మార్చ్ 6(జర్నలిస్ట్ వార్త):** ఇంటింటికీ త్రాగు నీరు అందించడమే తన లక్ష్యం అని సర్పంచ్ గారే సహేంద్రభిక్షపతి అన్నారు.మండల కేంద్రంలోని గుబ్బడి తండలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతుండంతో శుక్రవారం మంచి నీటి బోరు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సహేంద్రభిక్షపతి మాట్లాడుతూ గ్రామంలో ఏ ఒక్కరూ త్రాగు నీటి కోసం ఇబ్బంది పడొద్దని అన్నారు.మానవ మనుగడకు,ఆరోగ్యంగా జీవించేందుకు కనీస అవసరాలలో త్రాగునీరు ఒక్కటని అన్నారు.గ్రామాన్ని అభివృద్ధిలో గ్రామస్థుల సహకారం ఉండాలని కోరారు.గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి తీసుకు వస్తె పరిష్కరిస్తానని తెలిపారు.తండా లో బోరు వేయించడంతో తండా ప్రజలు ఆనందం వ్యక్తం చేసి సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మచ్చ రమేష్,వార్డు మెంబర్ గారే కల్యాణివిష్ణు,బిల్ కలెక్టర్ మల్లయ్య, మహిముద్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



**రాయపర్తి/మార్చ్ 6(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి కుమారుడు సందీప్ - చందన ల వివాహం వర్ధన్నపేట లోని ఉప్పర పల్లి క్రాస్ రోడ్డు లోని కళ్యాణ లక్ష్మి గార్డెన్ లో జరగగా వివాహానికి శుక్రవారం మాజీ మంత్రి,ఎర్రబెల్లి దయాకర్ రావు,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగా రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, ఐత రాశీచందర్, గజవెల్లి



# ముత్తారం గ్రామంలో ఆధ్యాత్మిక సందడి..

## త్రికూటేశ్వరాలయంలో 19 నూతన విగ్రహాల ప్రతిష్ఠ





**భీమదేవరపల్లి/మార్చి6 (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామంలో కాకతీయుల కాలం నాటి చారిత్రక శ్రీ త్రికూటేశ్వరాలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. వందల ఏళ్లుగా పూజలు జరగక శిథిలావస్థకు చేరుకున్న ఈ ఆలయం నేడు శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర మహారాజు ఆదేశాలతో గ్రామ ప్రజల సహకారంతో పునరుజ్జీవం పొందుతోంది. సుమారు 13వ శతాబ్దంలో కాకతీయుల కాలంలో నిర్మితమైన ఈ త్రికూటేశ్వరాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.
ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహోత్సవాల్లో భాగంగా మార్చి 8వ తేదీ ఉదయం 6 గంటలకు శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర మహారాజు చేతుల మీదుగా బ్రహ్మముహూర్తంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు.

**మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక వేడుకలు**

మార్చి 6వ తేదీ (శుక్రవారం) నుండి మార్చి 8వ తేదీ (ఆదివారం) వరకు మూడు రోజుల పాటు ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీ మహా మృత్యుంజయేశ్వర స్వామి వారి జీర్ణోద్ధరణతో పాటు మొత్తం 19 నూతన విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. నూతన గణపతి, గౌరీదేవి, విష్ణుమూర్తి, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, రెండు నందులు, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శిఖర త్రికలశం మరియు ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**108 జంటలతో మహా హోమం**

ఈ మహోత్సవాల్లో భాగంగా మార్చి 7వ తేదీ (శనివారం) ఉదయం 11:30 గంటలకు 108 జంటలతో మహా హోమం నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు వెంకట సురేందర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

**సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు**

**అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**

**25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం**


**3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం**

**పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం**

**స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్**

**లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా**

**అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు**



**అమరావతిమార్చి6(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు.
సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు.
రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బడ్జెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుందామన్నారు సీఎం. పల్లెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నామని.. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తామన్నారు. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించేలా చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు ముఖ్యమంత్రి. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గిన్నిస్ రికార్డు సాధించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డేను నిర్వహించామన్నారు. యోగా, నేచురోపతి లాంటి అంశాలను మేళవించి ప్రజారోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ క్రైమ్స్, సైకోలు సోషల్ మీడియాలో అరాచకం చేస్తున్నారని.. మహిళలపై నేరాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. మావోయిస్టులను కట్టడి చేశామని.. ఫ్యాక్షనిజాన్ని రూపుమాపామని తద్వారా ప్రగతి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు కొత్తగా రప్పా రప్పా రాజకీయం వచ్చిందని.. 'పెళ్లికి వెళ్తే కూడా రప్పా రప్పా అంటూ దాడులు చేయాలా? భద్రతకు వెళ్లిన ఎస్ఐ గాయపడేలా పర్యటనలు ఉంటాయా? గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్లను పక్కన పెట్టుకునే నాయకుడు ఎక్కడైనా ఉంటారా? కటౌట్లకు పొట్టేళ్లతో రక్తాభిషేకం చేయటం ఏమిటి? ఇంత నేరుగా హింసను ప్రోత్సహిస్తారా?' అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టు మార్టానికి కారకులైన వారు పోస్టు మార్టానికే వెళ్తారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. 'రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి.. టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్లను 6-7 గంటల ప్రయాణం ఎవరైనా చేస్తారా? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడతారా? మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని సీఎం విమర్శించారు. తెలియకుండా జరిగిన నేరంకాదని.. కుట్రతోనే కావాలని చేసిన నేరం ఇది అని అన్నారు. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదికలో కూడా 'అది కల్తీ నెయ్యి' అని స్పష్టంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదని సీఎం అన్నారు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి నైవేద్యం కల్తీ చేసి క్షమాపణలు చెప్పరా అని నిలదీశారు. మత సామరస్యాన్ని గౌరవిస్తూ క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా అంటూ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు కొనసాగిస్తున్నామని, వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు.